తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ బుధవారం 14 - 10 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి 

# బీఎస్ఏ జాతీయ అవార్డుకు వంగపల్లి రమేష్ కుమార్ ఎంపిక






ప్రజావారధి/శాలిగౌరారం

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం అంబారిపేట గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు వంగపల్లి రమేష్ కుమార్ బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఏ) జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. మంగళవారం హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో బీఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఎంపిక పత్రాన్ని అందుకున్నారు. కరోనా విపత్కర పరిస్థితులలతో పాటు పలు సామాజిక సేవలు, తాను ప్రజలకు అందించిన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినట్లు రమేష్ కుమార్ తెలిపారు. నవంబర్ 15న ఢిల్లీలో జరిగే బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ సదస్సులో అవార్డును అందుకోనున్నట్లు తెలిపారు.

# మోత్కూర్ గ్రంథాలయానికి 100 పుస్తకాలు అందజేసిన ఎంపీడీవో

ప్రజావారధి/మోత్కూరు



మోత్కూరు శాఖ గ్రంథాలయానికి మోత్కూరు ఎంపీడీవో ధరావత్ బాలాజీ నాయక్ 100 పుస్తకాలను మంగళవారం గ్రంథాలయం చైర్మన్ కోమటి మత్స్యగిరికి బహుకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలాజీ నాయక్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమౌవుతున్న నిరుద్యోగులకు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మోత్కూరు శాఖ గ్రంథాలయం చేపట్టిన పుస్తకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా తన వంతుగా వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన ప్రత్యేక స్టడీ మెటీరియల్ ను అందజేసినట్లు తెలిపారు. పుస్తకాల సేకరణలో మోత్కూరు గ్రంథాలయం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పుస్తకాలను బహుకరించిన ఎంపిడీవో బాలాజీ నాయక్‌కు గ్రంథాలయ చైర్మన్ మత్స్యగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం ఇన్‌చార్జి చిలకమర్రి బాబుచారి, బయ్యని రాజు, కొయ్యలకారి జహంగీర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయూటీఎస్ జిల్లా కార్యవర్గంలో శాలిగౌరారం మండలానికి చోటు

ప్రజావారధి/శాలిగౌరారం

పీఆర్టీయూటీఎస్ నల్గొండ జిల్లా నూతన కార్యవర్గంలో శాలిగౌరారం మండలానికి చెందిన ఉపాధ్యాయులకు చోటు దక్కింది. జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా షేక్ ఫజల్ పాషా, టీ.వీరాస్వామి, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా వై.నిర్మల సుజాత, ఉపాధ్యక్షులుగా అనుముల శ్రీనివాస్, ఎండి.ఇస్మాయిల్, కుక్కడపు శ్రీనివాస్ ఎన్నికైనా సందర్భంగా మండల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పీఆర్టీయూటీఎస్ శాలిగౌరారం మండల శాఖ తరపున మండల అధ్యక్షులు పున్న శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుత్తా ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# వల్లాలలో అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



ప్రజావారధి/శాలిగౌరారం

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలోని శ్రీ పార్వతీ శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో శివ దుర్గా కమిటీ ఆధ్వర్యంలో 16వ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు దేవాలయంలో కొలువైన అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ శివసాయి రైస్ ఇండస్ట్రీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారి ఆధ్వర్యంలో అన్నప్రసాదం గ్రామస్థులకు వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ పార్టనర్స్ కన్మంతరెడ్డి కేశవరెడ్డి, దోనూరి సత్తిరెడ్డి నర్సిరెడ్డి, ఆలయ పూజారి వావిలాల రామలింగ శర్మ, గ్రామ సర్పంచ్ భూపతి తిరుపతమ్మఉపేందర్ గౌడ్, ఉప సర్పంచ్ రాగి దావీదు, మాజీ సర్పంచ్ భూపతి మంగమ్మవెంకన్న గౌడ్, మాజీ ఎంపీటీసీ మాదగోని కవితరామలింగయ్య , శివదుర్గా కమిటీ సభ్యులు, భవానీ మాలధారణభక్తులు తదితరులు పాల్గొన్నారు.